# లవ్‌లీ స్టోరీస్

## గుండెను గుచ్చిన గులాబీ

**దాదా హయాత్**

ఒకరోజు ఉదయంపూట అనుకోకుండా అతనికి పోస్టులో వచ్చిందా గులాబీ.

ఎప్పట్లాగే ఆ రోజు కూడా మామూలుగానే తెల్లవారిందతనికి. మామూలుగానే కాల కృత్యాలు తీర్చుకుని స్నానం చేశాక టిఫిన్ తీసుకుని పత్రికాఫీసుకి బయల్దేరబోతుండగా పోస్టుమేన్ ఒక చిన్న పార్సల్ తెచ్చిచ్చాడు. తెరిచి చూస్తే గులాబిపువ్వు.

ప్రతిరోజులాగే ఆ రోజు కూడా మామూలుగానే గడిచిపోతుందనుకున్న అతనికి పోస్టులో ఆ గులాబిపువ్వు రావడం ప్రత్యేకంగానే అనిపించింది. గులాబీపువ్వుతో పాటు అందమైన దస్తూరీలో ఒక చిన్న కాగితం కూడా కనిపించింది.

'మధుకర్ గారికి

ప్రేమతో'

-అని మాత్రం వుందా కాగితంలో.

అలాంటి సందేశం రావడం అతనికి కొత్త. అందుకే కొంచెం విడ్డూరంగా అనిపించింది.

ఆ గులాబీ వాడిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఒక రంగులేని పాలిథిన్ పేపర్లో ఆ పువ్వుని అందంగా చుట్టారు. గులాబీమీద చిలకరించిన నీళ్ళు ఇంకా తడిగానే చేతికి తగిలాయి. పోస్టుముద్రని బట్టి స్థానిక పోస్టాఫీసులో క్రితం రోజు పోస్టయిందా పార్సల్. పోస్టు చేయడానికి కొద్దిసేపటిముందే తాజాగా తుంచినట్టుంది. అందుకే ఆ గులాబీ పువ్వు ఇంకా వాడిపోలేదు.

పూలకు నిజంగానే మనసును అహ్లాదపరిచే గుణం వుంటుందని ఆ గులాబీని చూసి కొత్తగా కనిపెట్టినట్టుగా అనిపించిందతనికి. అంత వరకు ఎలాంటి భావం లేకుండా స్తబ్దుగా వున్న అతని మనసు ఆ గులాబీ పువ్వును చూస్తూనే వికసించినట్టనిపించింది.

ఆ గులాబీని కాసేపలాగే చూస్తూ కూచుండిపోయిన వాడల్లా చిన్నగా నిటూర్చి దాన్ని టేబుల్‌మీద తన పుస్తకాల పక్కనే వుంచి ఆఫీసుకు బయల్దేరడానికి లేచాడు.

✿ ✿ ✿ ✿ ✿ ✿

రెండు రోజుల తర్వాత మళ్ళీ ఒక గులాబీ అతనికి పార్సల్‌లో వచ్చింది. మరో రెండు రోజులకు ఇంకోటి వచ్చింది. ఆ తర్వాత మళ్ళీ రెండు రోజులకు మరొకటి.

అలా ఒకదాని వెంట ఒకటిగా ప్రతి రెండు రోజులకు ఒకసారి ఒక్కో గులాబీపువ్వు పార్సల్‌లో వస్తుండడం అతన్ని ఆలోచనలో పడేసింది. మొదటి రోజు అలా గులాబీపువ్వు వచ్చినప్పుడు ఎవరో సరదాగా ఆ పని చేసి వుండాలని ఆ విషయం పెద్ద సీరియస్‌గా తీసుకోలేదు. అయితే క్రమం తప్పకుండా ఎవరో తనకు రెండు రోజులకోసారి గులాబీ పువ్వు పంపుతుండడంతో ఆ పంపుతున్న వారెవరై వుంటారో నని ఆలోచన వచ్చింది. గులాబీ పువ్వుతో పాటు ప్రతిసారీ ఒక కాగితం వస్తూనే వుంది. ప్రతిసారీ ఆ కాగితం మీద ఒకే మాట- 'మధుకర్ గార్కికి, ప్రేమతో' కింద సంతకం లాంటిదేవీ వుండదు.

చేతిరాతల గురించి అతనికి తెలిసింది. చాలా తక్కువ. తనకు తెలిసినంతలో ఆ చేతిరాతని బట్టి ఏం తెలుస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాడు. ఆ చేతిరాత గుండ్రని అక్షరాలతో కుదురుగా వుంటోంది. దాన్నిబట్టి అదెవరో అమ్మాయి చేతిరాత అనుకోవచ్చా?

గులాబీపూలు ఆగకుండా వస్తూనే వున్నాయి. రోజులు గడుస్తున్న కొద్దీ ఆ గులాబీ పూలు పంపిస్తున్నదెవరో తెలుసుకోవాలనే తహతహ పెరిగిపోయింది. చివరికి తను పని చేస్తున్న పత్రికలోనే ఒక ప్రకటన ఇచ్చాడు-

'మై డియర్ గులాబీ,

మీకు సంతకాలు చేసే అలవాటు లేదా?

లేక, గులాబీ మీ సంతకమా?

తెలియజేయండి.

మధుకర్'

అతని ప్రకటనకు రెండు రోజుల్లోనే సమాధానం వచ్చింది. ఈసారి గులాబీతోపాటు వచ్చిన కాగితం మీద ఒకే వాక్యం రాసుంది.

'గులాబీలు నవ్వుతాయి- మాట్లాడవు'

దానికి జవాబుగా అతను మళ్ళీ ప్రకటన ఇచ్చాడు-

'ఈ గులాబీ మాట్లాడుతుంది. నాకు తెలుసు'

రెండు రోజుల్లో దానికి సమాధానం వచ్చింది-

'గులాబీ చేత మాట్లాడించడానికి పత్రికల్లో ప్రకటన ఇవ్వక్కర్లేదు. ఈ కింది అడ్రసుకి ఉత్తరం రాస్తే చాలు'

ఆ అడ్రసు: 'కేరాఫ్ పోస్టుమాస్టర్'

అతనా అడ్రసుకే ఉత్తరం రాశాడు-

'మై డియర్ గులాబీ,

గులాబీలు పంపి ఆసక్తి రేకెత్తించే బదులు నేరుగా వచ్చి నన్నే కలుసుకోవచ్చుగా?

మధుకర్.

దానికి సమాధానం-

'గులాబీద్వారా మిమ్మల్ని కలుసుకుంటున్నానుగా'

అతనికి విసుగు పుట్టి సమాధానం రాయ లేదు.

'మళ్ళీ వచ్చిందో గులాబీ-

'కోపం వచ్చిందా? నేను మిమ్మల్ని కలుసు కునే స్థితిలో లేనేమోనని ఆలోచించరేం?

ఈసారి నన్ను కలుసుకోగల స్థితిలో లేరో తెలియ జేయవచ్చుగా? కలుసుకోలేక పోతే పేరైనా చెప్పవచ్చుగా?'

దానికి సమాధానం-

'సమయం వచ్చినప్పుడు అన్నీ తెలుస్తాయి'

అతనికి భరించలేని విసుగొచ్చింది. గబు క్కున లెటర్ పేడ్ అందుకుని ఘాటుగా రాసేశాడు-

'మై డియర్ గులాబీ,

ఈ చెలగాటం నాకేం నచ్చలేదు. మీరెవరో తెలియజేశారా సరేసరి. లేదా, నేనింక జవాబులు రాయబోవడం లేదు.

మధుకర్.

దానికి జవాబొచ్చింది-

'మీరు సమాధానం రాస్తారు- నాకు తెలుసు.'

అతను సమాధానం రాయలేదు.

మళ్ళీ గులాబీ వచ్చింది-

'సమాధానం రాయరూ?'

అతను సమాధానం రాయలేదు.

ఆ తర్వాత వర్సగా మూడు గులాబీలు వచ్చాయి. మూడింటితోనూ ఒకే వేడికోలు-

'సమాధానం రాయరూ?'

అతను వేటికీ సమాధానం రాయలేదు.

చివరికో వుత్తరం వచ్చింది-

'మీరు సమాధానం రాయకపోతే నేను ఆత్మ హత్య చేసుకుంటాను.'

అతను దానికి సమాధానం రాయలేదు.

మళ్ళీ ఒక వుత్తరం-

'బెదిరింపు అనుకోకండి. నిజంగానే నేను ఆత్మహత్య చేసుకుంటాను'

దానికీ అతను సమాధానం రాయలేదు.

మళ్ళీ వుత్తరం వచ్చింది-

'ఈ నెల ఇరవైఒకటో తేదీలోగా మీరు సమాధానం రాయకపోతే ఇరవైరెండో తేదీన నేను ఆత్మహత్య చేసుకుంటాను.'

ఆ వుత్తరం చూశాక అతను కొంచెం ఆలోచించాడు. తర్వాత లెటర్‌పేడ్ అందుకుని రాయడం మొదలెట్టాడు.

'ఈ నెల ఇరవై ఒకటో తేదీ రాత్రి ఎనిమిది గంటలదాకా మీకోసం ఎదురుచూస్తాను. ఈలోగా మీరు నన్ను కలుసుకోవడం గానీ, కనీసం మీరెవరో తెలియజేయడం గానీ చేయకపోతే మిమ్మల్ని మర్చిపోతాను. శాశ్వ తంగా మీకు సమాధానం రాయడం మానే స్తాను.'

ఆ వుత్తరం పోస్టు చేశాక అతనికి తాను చేసింది మంచి పనేనా అనిపించింది.

మంచిపని అయినా కాకపోయినా ఇప్పుడు చేయగలిగింది ఏమీ లేదు.

తన వుత్తరం పోస్టైపోయింది.

✿✿✿✿✿✿

ఇరవై ఒకటోతేదీ సాయంత్రం దగ్గర పడు తుండగా అతన్లో చిత్రమైన అలజడి ప్రారంభమైంది.

ఆమె వస్తుందా?

లేక, తన ఉత్తరాన్ని హాస్యంగా తీసి పారే



ఈ కథ కోసం ప్రత్యేకంగా తీయించిన ఫోటో ఇది.
ఫోటోగ్రాఫర్: వై.ఎస్.ఎస్. మూర్తి.

స్తుందా?

అంతలోనే అతని మనసులో ఒక ఇబ్బంది కరమైన సందేహం.

ఇదంతా నిజం కాదేమో!

ఎవరో తనని ఆటపట్టించడానికి ఇదంతా చేశారేమో!

క్షణాలు గడుస్తున్న కొద్దీ తనలో అనుమానం ఎక్కువ కావడం అతనికే ఆశ్చర్యంగా అనిపించింది. ఎందుకు తనలో ఈ అనుమానం? ఆ వుత్తరాలు రాసిన మనిషి నిజానికి తనకేమవుతుంది? ఆమె ఎవరో తనకు తెలియకపోతేనేం? ఆమె వచ్చి తనని కలుసుకోకపోతే తనకొచ్చిన నష్టం ఏమిటి? ఈ ప్రశ్నలన్నింటికీ ఒక్కోసారి ఒక్కోవిధమైన సమాధానం తడుతోంది. ఏ సమాధానం తనకు తృప్తి కలిగించడం లేదు. తనమీద తనకే ఒక విధమైన అసంతృప్తి క్షణక్షణానికీ పెరిగి పోతోంది.

ఆలోచనలకు అడ్డుకట్ట వేయడానికి పుస్తకం పట్టుక్కూచున్నాడు. అయితే పుస్తకం మీద మనసు లగ్నం కావడం లేదు. వద్దన్నా మళ్ళీ మళ్ళీ అవే ఆలోచనలు మనసును ముసురుకుంటున్నాయి.

విసుగ్గా పుస్తకం పక్కన పడేస్తూ కుర్చీ లోంచి లేచి పచార్లు ప్రారంభించాడు. మాటి మాటికీ అతని చూపులు గోడ గడియారం మీదికే పోతున్నాయి.

ఎనిమిది గంటలు దగ్గర పడుతున్న కొద్దీ అతన్లో క్రమంగా నిస్పృహ ఆవరించుకోనారంభించింది.

ఆమె రాదు.

తనకు తెలుసు, ఆమె రాదు.

సరిగ్గా ఎనిమిది గంటలైంది.

అయిపోయింది.

ఆమె రాలేదు.

ఇక రాదు.

అతను నిస్పృహగా కుర్చీలో కూలబడ్డాడు.

సరిగ్గా అదే సమయంలో...

కాలింగ్ బెల్ ఒక్కసారిగా మోగడంతో అతను అదిరిపడి కుర్చీలోంచి దిగ్గున లేచి నిలబడిపోయాడు.

కాలింగ్‌బెల్ మళ్ళీ మోగింది.

అతను పిచ్చివాడిలా తలుపు దగ్గరికి పరిగెత్తాడు.

గుండెలు దడదడ లాడుతుండగా తలుపు తెరిచాడు.

నడవాలో లైటు ఫెయిల్ కావడంతో చీకటిగా వుంది. గుమ్మంలో నిలబడి వున్న మనిషెవరో స్పష్టంగా కనిపించడం లేదు.

"ఎవరు?" గుండె చిక్కబట్టుకుంటూ అడిగాడు.

"లోపలికి రావచ్చా?"

మధుకర్‌లో ఏర్పడిన నిరాశకు అంతులేదు.

గంభీరంగా ధ్వనించిన ఆ గొంతు అమ్మాయిది కాదు.

✿✿✿✿✿✿

లోపలికొచ్చిన ఆ మనిషి సుమారు నలభై అయిదేళ్ళ వయసుంటుంది. స్ఫురద్రూపి. కళ్ళు సునిశితంగా చూస్తున్నాయి.

"నేను మీ గులాబీని కానని నిరాశ పడుతున్నారా?" అడిగాడా వ్యక్తి.

మధుకర్ ఆశ్చర్యానికి అంతులేదు.

"మీరు..."

"నా పేరు ఆనందరావు. కంగారు పడకండి, మీకు గులాబీలు పంపింది నేను కాదు. ఆమె ఎవరో చూడాలని నిజంగా మీకంత ఆత్రంగా వుందా? నా వెంట రండి. ఆమె దగ్గరికి మిమ్మల్ని నేను పిల్చుకు వెళ్తాను."

"కానీ..."

"మీరు గులాబీని చూడాలని అనుకుంటున్నారా లేదా?" సూటిగా సూటిగా ప్రశ్నించాడతను.

మధుకర్ ఒక నిర్ణయానికి వచ్చేశాడు.

"పదండి," అన్నాడు అతని వెంట వెళ్ళడానికి సిద్ధపడుతూ.

తన ఇంటికి కొంత దూరంలో ఓ కారు నిలబడి వుంది. ఆనందరావు ఆ కారు తలుపు తెరిచి, "కూర్చోండి", అన్నాడు.

మధుకర్ కూర్చున్నాక కారు బయల్దేరింది.

పావుగంట తర్వాత ఒక ఇంటి ముందాగింది.

ఆ పావుగంటలోనూ ఆనందరావు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. చాలా ఇబ్బంది కరమైన నిశ్శబ్దం వాళ్ళిద్దరి మధ్యా ఆవరించుకుంది.

కారాగుతూనే మధుకర్ దిగాడు. ఆ ఇల్లు ఎలా వుందో ఏమిటో ఏమాత్రం గమనించలేదు. ఆత్రంగా ఆనందరావు వెంట లోపలికి నడిచాడు.

ఇంట్లోకి వెళ్ళాక ఆనందరావు ఒక గది ముందు నిలబడ్డాడు. ఆ గది తలుపు మూసి వుంది. చప్పుడు చేయవద్దన్నట్టుగా సైగచేసి నెమ్మదిగా తలుపు తోశాడు.

మధుకర్ వూపిరి బిగపట్టాడు.


అతని గుండె చిత్రంగా స్పందించసారంభించింది.

ఆనందరావు ఆ గదిలోపలికి వెళ్ళలేదు. గుమ్మం దగ్గరే నిలబడ్డాడు.

ఆ గదిలో ఒక యువతి మంచం మీద గాఢంగా నిద్రపోతోంది. ఆమె మొహం అవతలికి తిరిగి వుండడం వల్ల ఆమె ఎలా వుంటుందో చూడాలని మధుకర్ చేసిన ప్రయత్నం ఫలించలేదు.

"చూడండి మధుకర్. ఆమే మీ గులాబీ"

## పాపం తగులుతుందా?



ఇటీవల సంజయ్‌దత్ తన భార్యకు విడాకులు ఇస్తున్నట్లు ఎన్నో వార్తలు వచ్చాయి. అలాగే సంజయ్‌దత్-మాధురి దీక్షిత్ పెళ్ళి చేసుకోబోతున్నట్లు కూడా వార్తలు వచ్చాయి.

ఈ విషయమై మాధురిని అడిగితే ఇలా చెప్పిందట.

సంజయ్ నా స్నేహితుడు అంతే! కాని అతన్ని నేను పెళ్ళి చేసుకోవాలని అనుకోలేదు. అతనికి పెళ్ళయ్యింది, భార్య వుంది. ఆమె అనారోగ్యంగా వుంది. నేను అతన్ని పెళ్ళి చేసుకుంటే నాకు పాపం తగులుతుంది.

## సైఫ్ అలీని మమత, అశ్వని కొట్టారు

సైఫ్ అలీని మమత కుల్కర్ణి, అశ్వనీ భావేలు చెంప దెబ్బలు కొట్టారు. అ... అ... తప్పుగా భావించకండీ. సైఫ్ అలీ మంచివాడే కాని 'ఆశిక్ ఆవారా' చిత్రంలోని రెండు షాట్స్‌లో రెండు చెంపదెబ్బలు తినాల్సి వచ్చింది.

పాపం! ఒక షాట్ పూర్తి అవ్వగానే ఇంకో షాట్‌లో కూడా చెంపదెబ్బ తిన్నాడు.



చెప్పాడు ఆనందరావు.

మధుకర్‌కి ఏమనడానికీ మాటలు రాలేదు. కళ్ళప్పగించి ఆ మంచం వైపు చూస్తుండి పోవడం తప్ప ఏమీ చేయలేక పోయాడు.

ఆనందరావు వివరిస్తున్నట్టుగా అన్నాడు-

"ఆమెకు మత్తు ఇంజెక్షన్ ఇవ్వడం జరిగింది. అందుకే ఆమె అలా వళ్ళెరక్కుండా నిద్రపోతోంది."

మత్తు ఇంజెక్షన్!

మధుకర్ అతని వైపు ఆశ్చర్యంగా చూశాడు.

ఆనందరావు జాగ్రత్తగా ఆ గది తలుపు మళ్ళీ మూసేసి అతని వైపు తిరిగాడు. "పదండి మధుకర్."

ఇద్దరూ ముందు గదిలోకి వెళ్ళి కూర్చున్నారు.

"చెప్పండి, మీకేం కావాలి? కాఫీ? టీ?" అంటున్నాడు ఆనందరావు.

మధుకర్‌లో అసహనం పరాకాష్ఠకు చేరుకుంది.

"నాకవేవీ అక్కర్లేదు. దయచేసి చెప్పండి. అమెకు మత్తు ఇంజెక్షన్ ఇవ్వాల్సినంత అవసరం ఏమిటి?" అడిగాడు.

ఆనందరావు చూపుల్లో మార్పు లేదు.

"మీ దగ్గరికి తీసుకెళ్ళమని చాలా గొడవ చేసింది. అయితే తనున్న పరిస్థితిలో ఇంట్లోంచి బయటి తీసుకెళ్ళడం నాకిష్టం లేకపోయింది. అందుకే తనని శాంతింప జేయడం కోసం తప్పనిసరిగా మత్తు ఇంజెక్షన్ ఇవ్వక తప్పలేదు."

మధుకర్ విభ్రాంతంగా చూశాడు.

ఆనందరావు ఒక నిట్టూర్పు విడిచాడు.

"మిస్టర్ మధుకర్, మీకు గులాబీలు పంపిన మనిషి ఒక పిచ్చమ్మాయి కావచ్చని మీకెప్పుడూ అనిపించలేదా?"

పిచ్చమ్మాయి!

మధుకర్ ఉలిక్కిపడ్డాడు.

"అమెకు స్కిజోఫ్రీనియా," చెప్పాడు ఆనందరావు."

మధుకర్ ఆశ్చర్యంగా చూస్తూనే వున్నాడు.

ఆనందరావు వివరించడం మొదలెట్టాడు-

"పధ్నాలుగేళ్ళవరకూ తల్లి ప్రేమ చవి చూసి ఆ తర్వాత మారుటి తల్లి సంరక్షణలోకొచ్చి ప్రేమ అనేదే పూర్తిగా కోల్పోయిన దురదృష్టవంతులైన పిల్లలు ఒక్కోసారి ఎంతటి మానసికోద్వేషానికి గురై స్కిజోఫ్రీనియాకు లోనవుతారో ఉదాహరణ మీ కళ్ళెదుట ఇందాక కనిపించిన అమ్మాయే మిస్టర్ మధుకర్. అమెకు కావల్సింది ప్రేమ. అందుకే మీరు రాసిన కవితల్లో ప్రేమను వెతుక్కుని మీకు గులాబీలు కానుకగా పంపించింది. ఆశ్చర్యపడకండి. అది కూడా ఆమె ఉన్మాద స్థితిలో ఒక భాగం."

మధుకర్‌కి గుండెనెవరో క్రూరంగా నలుపుతున్న అనుభూతి కలిగింది. నాలుక ఒక్కసారి చేదుగా మారి పోయింది.

ఆనందరావు ఇంకా చెప్పుకుంటూ వెళ్ళాడు-

"తనున్న స్థితిలో మీరు తన గులాబీలకు సమాధానంగా పత్రికల్లో ప్రకటనలివ్వడం, తన పుత్తరాలకు జవాబులు రాయడం ఆమెకు చాలా ఆనందాన్నిచ్చింది. మీ నుంచి విడవకుండా జవాబులు వచ్చేసరికి ఆమెలో మానసికంగా చాలా మార్పులు రానారంభించాయి. ఇదే పరిస్థితి ఇలాగే సాగితే ఆమె నయం కావచ్చునని కూడా డాక్టర్ ఆశ చూపించాడు. అలాంటి సమయంలో మీరు అకస్మాత్తుగా ఆమెకు జవాబులు రాయడం మానేశారు. దాంతో తన మానసిక పరిస్థితి చాలా అస్తవ్యస్తమైపోయింది. మీ నుంచి పుత్తరాలు రాకపోవడంతో తనెలాంటి దీనస్థితికి చేరుకుందో మీరూహించలేరు" రెండు చేతుల్లోనూ మొహం దాచుకున్నాడు.

ఆయన నిశ్శబ్దంగా రోదిస్తున్నాడని మధుకర్ అర్థం చేసుకున్నాడు. కొద్ది క్షణాల తర్వాత ఆయన చేతుల్లోంచి మొహం పైకెత్తాడు. "అయాం సారీ" అన్నాడు మళ్ళీ మామూలుగా మారడానికి ప్రయత్నిస్తూ.

"మీరామే కేమౌతారు?" అడిగాడు మధుకర్.

"ఆమెనీ స్థితికి తెచ్చిన దుర్మార్గపు తండ్రిని నేనే. మొదటి భార్య చనిపోతూనే నా ఆనందం కోసం రెండో పెళ్ళి చేసుకున్నాను. సవతి కూతుర్ని ప్రేమగా చూడలేక పోవడం నా రెండో భార్య తప్పు కాదు. కన్నతండ్రినై వుండి నేను కూడా స్వార్థపూరితంగానే ప్రవర్తించాను. నా తప్పు నేను గుర్తించేసరికి సమయం చేయి దాటి పోయింది"

మధుకర్ చప్పున ఆయన చెయ్యి పట్టుకున్నాడు.

"సర్, మీరింకేమీ చెప్పొద్దు నాకంతా అర్థమై పోయింది.

నా పుత్తరాల వల్ల మీ అమ్మాయి పరిస్థితి చక్కబడుతుందనే నమ్మకం మీకుంది గదా?" అన్నాడు.

ఆనందరావు నెమ్మదిగా తలూపాడు.

మధుకర్ స్థిరంగా అన్నాడు-

"నా పుత్తరాల్లో మీ అమ్మాయి పోగొట్టుకున్న ప్రేమ తిరిగి వెతుక్కుంటూ వుంటే తనకా ప్రేమ అందించడానికి నేను సిద్ధంగా వున్నాను."

అతని కళ్ళలో తడి లీలగా మెరవడం ఆనందరావు గమనించలేకపోయాడు.